


# బాలయ్య డాకు మహారాజ్ ట్రైలర్ వచ్చేసింది

**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. వాల్తేరు వీరయ్యతో గతేడాది బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్‌లో బాలయ్య డాకు మహారాజ్ పాత్రతో పాటు నానాజీ అనే డ్యూయల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ వోల్టేజీతో ఉన్న ఈ ట్రైలర్ చూస్తుంటే బాలయ్య మరో హిట్ కొట్టబోతున్నాడని తెలుస్తుంది.

# తండేల్ సినిమా లో శివ శక్తి సాంగ్ రిలీజ్



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**

నాగచైతన్య , సాయిపల్లవి జంటగా చందు మొండేటి దర్శకత్వంలో వస్తున్న తండేల్ సినిమా లో శివ శక్తి సాంగ్ ను రిలీజ్ చేశారు మూవీ టీం. గీత ఆర్ట్స్ బ్యానర్ పై లో బన్నీ వాసు నిర్మాణంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఇప్పటికే తండేల్ సినిమా నుంచి టీజర్, బుజ్జితల్లి సాంగ్ రిలీజ్ చేయగా అవి బాగా వైరల్ అయ్యాయి. ఇక ఈ సినిమా ఫిబ్రవరి 7న రిలీజ్ కాబోతున్నట్టు ప్రకటించారు.తండేల్ సినిమా నుంచి శివుడి సాంగ్ ని రిలీజ్ చేశారు. నమో నమో నమః శివాయ..' అంటూ సాగిన శివశక్తి పాట ప్రస్తుతం యూట్యూబ్ లో ట్రెండ్ అవుతుంది. ఈ పాట జొన్న విత్తులరామలింగేశ్వరావు రాయగా దేవీశ్రీ ప్రసాద్ సంగీత దర్శకత్వంలో తెలుగులో అనురాగ్ కులకర్ణి , హరిప్రియ అద్భుతంగా పాడారు. హిందీలో దివ్య కుమార్ సలోని థక్కర్ ఈ సాంగ్ ను పాడారు.ఈ సాంగ్ ని తెలుగు , తమిళ్ , హిందీ బాషల్లో రిలీజ్ చేశారు. అయితే సాంగ్ లిరిక్స్ తో సాటు ట్యూనింగ్ బాగుందంటున్నారు సాయిపల్లవి ఫ్యాన్స్ . గీతా ఆర్ట్స్ బ్యానర్ లో వస్తున్న ఈ సినిమా ఫిబ్రవరి 7 న రిలీజ్ అవుతుంది.

# అల్లు అర్జున్ కు పోలీసుల మరో షాక్..

తెలంగాణ పోలీసులు మరోసారి అల్లు అర్జున్ కు షాక్ ఇచ్చారు. తెలంగాణలోని రేవంత్ సర్కార్ మాత్రం తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెంది.. ఆమె కుమారుడు శ్రీతేజ్ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రితో పాటు ఇతర మంత్రులు కాంగ్రెస్ నాయకులు.. శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఉన్నా అల్లు అర్జున్ తో పాటు ఇతర హీరోలెవరు ఆ బాలుడిని పరామర్శించలేదని చెబుతూ వస్తున్నారు.



తీరా చూస్తే మాత్రం అల్లు అర్జున్ తో పాటు ఇతర హీరోలు ఆ బాబును పరామర్శాస్తామంటే మాత్రం కలవకుడా డ్డుకుంటున్నారు. ఓవైపు హీరోలు పరామర్శిండం లేదని వీళ్లే అంటారు. మరోవైపు పరామర్శించేందుకు వచ్చే హీరోలకు పర్మిషన్ ఇవ్వరు. ఇదంత చూస్తుంటే.. అమ్మ పెట్టదు.. అయ్య అడక్కతిననీయదు అన్న దుస్థితి నెలకొంది.

**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**

# గేమ్ ఛేంజర్' ఈవెంట్: పవన్ స్పీచ్ సూపర్ హిట్



**డైలీ రిపోర్ట్ న్యూస్ డెస్క్:**

గేమ్ ఛేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రాజమండ్రి కి దగ్గర్లోని వేమగిరిలో ఘనంగా జరిగింది. ఈఈవెంట్ కు పవన్ కల్యాణ్ అతిథిగా రావడమే ప్రత్యేకత. గోదావరి జిల్లాలో ఈ వేడుక నిర్వహించడం, పవన్ రావడం తో మెగా అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. రామ్ చరణ్ నుంచి దిల్ రాజు వరకూ అందరూ ముక్తసరిగానే మాట్లాడారు. సమయం మించిపోతోందనో, వేడుక రసాభస కాకూడదనో... మైకు పట్టుకొన్న వాళ్లంతా క్లుప్తంగా తమ ప్రసంగాలు ముగించారు. ఓ దశలో పవన్ కూడా 'స్పీచులు త్వరగా ముగించండి' అంటూ నిర్వాహకులకు సూచన ఇచ్చారు. సినిమా వేడుకల్లో తరచూ చూసే వినోద కార్యక్రమాలేం కనిపించలేదు. పవన్ కల్యాణ్ స్పీచ్ ఒక్కటే ఈ వేడుకకు ప్రధాన ఆకర్షణ అయ్యింది.పవన్ ఈ వేదికపై చాలా విషయాలు మాట్లాడారు. వేదికపై ఉన్నవాళ్లందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, దాదా సాహెబ్ ఫాల్కే దగ్గర్నుంచి.. మహేష్, ప్రభాస్ వరకూ తెలుగు చిత్రసీమకు వన్నె తెచ్చిన హీరోల్నందరినీ గుర్తు చేసుకొన్నారు. వాళ్లకు కృతజ్ఞతలు తెలిపారు. అన్నింటికంటే ముఖ్యంగా తన ఉన్నతికి కారణమైన చిరంజీవిని ఈ వేదికపైనుంచి కృతజ్ఞతలు చెప్పుకొన్నారు. తమ కుటుంబం నుంచి ఎవరు ఎదిగినా దానికి కారణం ఆయనే అంటూ పవన్ చెప్పిన మాటలు అభిమానుల్ని ఆకట్టుకొన్నాయి.